


# మన మహతి న్యూస్

సత్యం... సమగ్రత... సమాజం కోసం...

నిజమైన వార్తలు | నిర్దిష్టకు విశ్లేషణ | ప్రజల గొంతుక




ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | సోమవారం అక్టోబర్ 26, 2026 | సంపుటి : 01 సంచిక : 253 | పేజీలు 8 వెల-5/-MANAMAHATINEWS.COM

# "మన్ కీ బాత్"కి 12 ఏళ్లు..

# ప్రధాని మోడీ భావోద్వేగ వ్యాఖ్యలు

- ప్రధాని మోదీ నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌కు 12 ఏళ్లు
- 2014 అక్టోబర్ 3న విజయదశమి సందర్భంగా తొలి ఎపిసోడ్ ప్రసారం
- మన్ కీ బాత్‌ను స్ఫూర్తిదాయకమైన యాత్రగా అభివర్ణించిన ప్రధాని




ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీ నెల నిర్వహించే రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్" 12 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ ప్రయాణం స్ఫూర్తిదాయకం మోడీ అభివర్ణించారు. దేశంలోని సామాన్య ప్రజలు చేస్తున్న అసాధారణ సేవలను గుర్తించి, వారి కృషిని దేశ ప్రజలకు పరిచయం చేయడానికి ఈ కార్యక్రమం గొప్ప అవకాశంగా నిలిచిందని అన్నారు. ఇన్నేళ్లుగా తనకు ఆప్యాయత, ఆదరణ చూపిన శ్రోతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 25న మన్ కీ బాత్ 139 వ ఎపిసోడ్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం 2014, అక్టోబర్ 3న విజయదశమి సందర్భంగా ప్రారంభమైంది.

## జర్మనీ సంస్థలకు వ్యూహాత్మక కేంద్రంగా భారత్



2లో..

- జర్మనీ కంపెనీలకు వ్యూహాత్మక కేంద్రంగా భారత్: మంత్రి పీయూష్ గోయల్
- 2-5 ఏళ్లలో భారత్‌లో కార్యకలాపాలు మూడింతలు చేయనున్న జర్మన్ సంస్థలు
- భారత్-ఐరోపా కూటమి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ముమ్మర చర్చలు

## తుపాను ముప్పు..

## రానున్న ఐదు రోజులు అప్రమత్తంగా ఉండాలి

ఏపీ హోంమంత్రి అనిత



2లో..

అర్నబ్ తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత ఆదేశించారు. రానున్న ఐదు రోజులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం నుంచి విస్తారంగా.. మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం బాపట్ల-విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే సూచనలు ఉన్నాయని..

## తుపాను ముప్పును సమర్థంగా ఎదుర్కొందాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన తుపాను ముందస్తు సమీక్ష
- వివిధ శాఖల సమన్వయంపై ఆదేశాలు
- సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం
- తుపాను హెచ్చరికలు, తీరం దాటే ప్రాంతాలు



అర్నబ్ తుపాను ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ నెల 28న బాపట్ల- విశాఖ మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉండటంతో ముందస్తు సన్నద్ధతపై సీఎం సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, జిల్లా కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులు, వ్యవసాయం, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

## నీటి వృథాపై రూ.5 వేల జరిమానా.. జీడబ్ల్యూఎంసీ కీలక నిర్ణయం

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నీటి ఎద్దడి ఏర్పడుతున్న నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. నీటి వృథాపై భారీగా జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.



## భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది



భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) సిద్దిపేటలో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. కొండ మల్లయ్య గార్డెన్‌లో బీజేపీ సీనియర్ నేత దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

## గోదావరిలో నీళ్లు ఖతం.. మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

- గోదావరిలో 3 టీఎంసీల నీటి నిల్వకు ప్రయత్నం
- ఎల్ నినోతో వర్షాభావ పరిస్థితులు పెరిగే అవకాశం
- పలు జిల్లాలకు తాగునీటి సరఫరాపై ముందస్తు చర్యలు
- రైతులు తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి



2లో..

## తీవ్ర వాయుగుండంగా మారిన 'అర్నబ్



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం స్థిరంగా కదులుతోంది. ప్రస్తుతం విశాఖకు 880 కి.మీ, కాకినాడకు 980 కి.మీ, మచిలీపట్నానికి 1,080 కి.మీ, బాపట్లకు 1,150 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. గంటకు 5 కి.మీ వేగంతో ముందుకు కదులుతోందని వాతావరణశాఖ తెలిపింది. తీవ్ర వాయుగుండం.. సోమవారానికి తుపానుగా బలపడుతుందని వెల్లడించింది.

# సంపాదకీయం

## వివేచన మేల్కొంది.. నిరసన రగుల్కొంది

స్వేచ్ఛ కోల్పోయినా, తగ్గిపోయినా మనిషి మనుగడ వర్ధిల్లుతుందా? అసాధ్యం. ఆహార ఇంధనాలు కొరవడినప్పుడు మనిషి జీవితంలో సుఖ సంతోషాలు కొరవడుతాయి. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఏం చేస్తారు? నిరసన తెలుపుతారు. తిరుగుబాటు చేస్తారు. ఇప్పుడు పలుదేశాలలో ప్రజలు ముఖ్యంగా యువజనులు పెద్దఎత్తున అదే చేస్తున్నారు. ఫ్రాన్స్, అల్బేనియా, బెల్జియం, బ్రెజిల్, చిలీ, ఇటలీ, మొరాకో, పోర్చుగల్.. అన్నట్టు మన భారత్‌లోనూ యువత ఉగ్రతాండవం చేస్తోంది. ఈ పరిస్థితులకు ప్రభుత్వాలదే బాధ్యత అని నిందిస్తున్నారు. సంక్షోభాన్ని ఉపశమింపజేసేందుకు గానీ, అపసవ్య పరిస్థితులను సరిదిద్దేందుకు గానీ ప్రభుత్వాలు చేయవలసినది చేయడం లేదని దేశ దేశాల జనులు భావిస్తున్నారు. కొన్ని యూరోపియన్ దేశాలలో అయితే నిరసనలు హింసాత్మకంగా పరిణమించాయి.

ఆహార ధరలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని హరించివేస్తున్నాయని, ఇంధన వ్యయాలు భరించలేని విధంగా ఉన్నాయని అమెరికాలో ప్రజాకోటి అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలే ఇందుకు కారణమని అమెరికన్లు నిందిస్తున్నారు. ఫ్రాన్స్‌లో విద్యార్థులు వీధుల్లో చెలరేగిపోతున్నారు. పాఠశాలల్లో సదుపాయాలు లోపించడం, ఉపాధ్యాయుల కొరతతో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయన్న ఆందోళనతోనే ఫ్రెంచ్ విద్యార్థి లోకం అట్టుడికిపోతోంది. ఈ పరిస్థితికి కారకుడు అధ్యక్షుడు మేక్రాన్ అన్నదే ప్రతి ఫ్రెంచ్ పౌరుడి మాట. వెలకట్టలేని బంగారు మాగాణాలను అమెరికా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారు అన్నది అల్బేనియాలో ప్రజాఫిర్యాదు. ప్రధానమంత్రి ఎడి రామ ఇందుకు బాధ్యుడని అల్బేనియన్ల ఆరోపణ. 'ఆహారాన్ని సమకూర్చుకోగలిగినప్పుడే, నాణ్యమైన విద్యను పొందగలిగినప్పుడే, నా పరిసరాల పచ్చదనాన్ని కాపాడుకోగలిగినప్పుడే నేను స్వేచ్ఛాయుత జీవిని' అన్న ప్రజల వివేకశీల వివేచనలో భాగమే ప్రస్తుతం దేశదేశాలను కుదిపేస్తున్న నిరసన పోరాటాలు. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం గుర్తుందా? ఉప్పుపై పన్నుకు వ్యతిరేకంగా ఆయన నిర్వహించిన నిరసన లాంటివే ప్రస్తుత నిరసనోద్యమాలు. నిజమే, ఉప్పుపై పన్ను ఒక వ్యక్తి స్వేచ్ఛను తగ్గించదు. అయితే వలస పాలకులు విధించిన ఉప్పు పన్ను మహాత్మాగాంధీ స్వేచ్ఛా దార్శనికతకు అసంగతమైనది. ఆ పన్ను విధించడంలో వలస పాలకుల ఆలోచనను ఆయన అసహ్యించుకున్నారు, ప్రజలను చైతన్యపరిచారు.

సార్వభౌమిక ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రతి పౌరుడి అమూల్యమైన హక్కు. అది ప్రజాస్వామిక నైతికత. మనది ప్రజాస్వామ్య దేశం. మరి ఓటర్ జాబితాల నుంచి 13,30,00,000 (26 రాష్ట్రాలలోని మొత్తం వయోజనులలో 14శాతం) పేర్లను తొలగిస్తే నిరసన ప్రజ్వరిల్లదని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఎలా విశ్వసించింది? ఈ సర్కారు అంత మందబుద్ధిగలదని నేను నమ్మలేకపోతున్నాను. ఒక 'ప్రక్రియ'ను అనుసరించి ఓటర్ జాబితాల నుంచి ఆ పేర్లను తొలగించినట్టు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) వెల్లడించింది. ఆ 'ఒక ప్రక్రియ' న్యాయవిహిత ప్రక్రియ కాదు. చట్టబద్ధంకాని చర్యకు పాల్పడినట్లు ఈసీఐ అంగీకరించింది. తొలగించిన ఓటర్ల పేర్లను జాబితాలలో తిరిగి చేర్చేందుకు ఎన్నికల సంఘం ఇప్పుడు 'ప్రత్యేక శిబిరాల'ను నిర్వహిస్తోంది.

26 రాష్ట్రాలలో మూడు దశలుగా సర్ ప్రక్రియను అమలుపరిచారు. మొదటి దశలో ఒక రాష్ట్రంలోను, రెండో దశలో 9 రాష్ట్రాలలోను, మూడో దశలో 16 రాష్ట్రాలలోను అమలుపరిచారు. ఆయా రాష్ట్రాలలో వయోజన జనాభా-- మొదటి దశ ఏకైక రాష్ట్రంలో 8.21 కోట్లు, రెండో దశ 9 రాష్ట్రాలలో 51.60 కోట్లు, మూడోదశ 16 రాష్ట్రాలలో 35.50 కోట్లు. ఓటర్ జాబితాల నుంచి తొలగించిన పేర్లు-- మొదటి దశలో 0.65 కోట్లు, రెండో దశలో 6.50 కోట్లు, మూడో దశలో 6.15 కోట్లు. మొత్తం తొలగింపులు (మృతులతో సహా) 13.30 కోట్లు. మొత్తం వయోజన జనాభాలో తొలగింపుల శాతం-- మొదటి దశలో 7.92శాతం, రెండో దశలో 12.6 శాతం, మూడో దశలో 17.18శాతం. మూడు దశలలో తొలగింపుల సగటు 14 శాతం.

ఓటర్ జాబితాలను రూపొందించడం వ్యయ ప్రయాసలతో కూడిన పని. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ అమలుకు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు? ఓటర్ల నమోదును మళ్లీ చేపట్టేందుకు చేస్తున్న వ్యయమెంత? ఆ వ్యయభారాన్ని ఎవరిపై మోపుతారు? పన్నుల రూపేణా ప్రజలపైనే కదా. అనేక సహేతుక కారణాలతో సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈసీఐకి సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. నోటీసు అందిన మరుసటి రోజే ఈసీఐ తన విధానాన్ని మార్చుకున్నది. రివాజు అయిన స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్)కు మళ్లింది. ఇదే నేను పైన ప్రస్తావించిన ఈసీఐ 'ఒప్పుకోలు'. పశ్చిమబెంగాల్‌లో మాత్రమే జాబితాల నుంచి పేర్ల తొలగింపునకు బాధితులయిన ఓటర్లు అప్పీల్ చేసుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఆ మేరకు దాఖలయిన 22,00,000 అప్పీళ్లలో దాదాపు 1,26,000ను ఆరునెలల్లో పరిష్కరించారు. 91--93శాతం అప్పీళ్లను అనుమతించారు. ఆ అప్పీలుదారుల పేర్లను ఓటర్ జాబితాలలో చేర్చాలని ఆదేశించారు. అయితే ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలలో వారు ఓటు వేయలేకపోయారు. ఇతర రాష్ట్రాలలో పేర్ల తొలగింపునకు గురైన ఓటర్లకు అప్పీల్ చేసుకునేందుకు అనుమతి లేదు. వారి పేర్లు ఓటర్ జాబితాలలో తిరిగి చేర్చేంతవరకు ఏ ఎన్నికల్లోను ఓటు వేసేందుకు అర్హులుకారు. సర్ బాధిత ఓటర్ల పునఃనమోదు అనేది ఈసీఐ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంది. సర్‌పై నిరసన సాధారణ నిరసన కాదు. స్వేచ్ఛ కోసం, ఓటుహక్కు కోసం పోరాటమది.

ఇప్పుడు ప్రజలు చేస్తున్న మరో పోరాటాన్ని చూద్దాం. అది ఆహారం కోసం ప్రజ్వరిల్లుతున్న పోరు. ఆహార ధరలు మిన్నంటుతున్నాయి. సామాన్య కుటుంబాలు భరించలేని ధరలవి. 80 కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వం నెలనెలా ఐదు కిలోల ఆహారధాన్యాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. అయితే అంతర్గత వలసదారులు అయిన కోట్లాది శ్రామికులకు ఆ సదుపాయం లభించడం లేదు. ఆహార ధరలు పెరిగిపోతుండగా అనియత/ దినసరి శ్రామికుల నిజవేతనాలు స్తంభించిపోయాయి లేదా తగ్గిపోతున్నాయి. దేశ శ్రామికశక్తిలో వీరు 20శాతంగా ఉన్నారన్నది వాస్తవం. ఇంతమంది కష్ట జీవుల జీవనయాతనలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పనవసరం లేదు.రగులుతున్న మరో పోరు చౌక ఇంధనం కోసం. పెట్రోలు, డీజిల్, విద్యుత్, గ్యాస్, కిరోసిన్, వంట చెరకు ధరలు పెరిగిపోతున్నాయి. బస్సు, రైలు, విమాన ప్రయాణాలు ప్రియమైపోతున్నాయి. టోకు ధరల సూచీ 11.39శాతంగాను, వినియోగవస్తువుల ధరల సూచీ 5.54శాతంగాను ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతం. యుద్ధాలు, ట్రంప్ సుంకాలు మొదలైన బాహ్య కారణాలు ధరల పెరుగుదలకు ఆజ్యం పోస్తున్నాయి. ఈ పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. 2009--11లో, ఆ తరువాత 2013--14లో ధరల పెరుగుదలకు యూపీఏ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని భారతీయ జనతా పార్టీ గొంతుచించుకున్నది.

ఈ నిరసన పోరాటాలు అణచివేతకు గురైన లేదా లేకుండా పోయిన హక్కుల కోసం కూడా కొనసాగుతాయి. పాలనా వ్యవస్థ మార్పు (రెజీమ్ చేంజ్) అనేది ఒక అవమానకరమైన అర్థాన్ని సంతరించుకున్నది. 'ప్రభుత్వం మార్పు'గా దానిని అర్థం చేసుకోవాలి. ఒక ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేసేందుకు శాంతియుతంగా నిరసనలు నిర్వహించడంలో ప్రతిపక్షాలు, పౌర సమాజ సంఘాలకు హక్కు ఉంది. ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం, దాని అవినీతిని బహిర్గతం చేయడం, అధికారం నుంచి దించేయడం అనేవి ప్రతిపక్షాల విధ్యుక్త ధర్మమని లోక్‌సభలో హరివిష్ణు కామత్ 1964 డిసెంబర్ 1న, ప్రణబ్ ముఖర్జీ 2016 నవంబర్ 19న ఉద్ఘాటించారు. ఇండియా కూటమికి, కాక్రోచ్ జనతా పార్టీకి, విద్యార్థి సంఘం ఏఐఎస్ఏకు, ఇతరులకు ఇప్పుడు ఈ హక్కును ఎందుకు నిరాకరిస్తున్నారు?

## తుపాను ముప్పు.. రానున్న ఐదు రోజులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అర్నబ్ తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత ఆదేశించారు. రానున్న ఐదు రోజులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం నుంచి విస్తారంగా.. మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం బాపట్ల-విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే సూచనలు ఉన్నాయని.. ఆ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని చెప్పారు.

ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, బీచ్‌లలోకి పర్యాటకులను అనుమతించవద్దన్నారు. భారీ అలలు ఎగసిపడే ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని.. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వ్యాప్తి చేయవద్దని సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్ జారీ చేసే అధికారిక హెచ్చరికలను పాటించాలని మంత్రి అనిత కోరారు.

## గోదావరిలో నీళ్లు ఖతం.. మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారే అవకాశం ఉందని, గోదావరి నీటి లభ్యత తగ్గకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. గోదావరిలో నీరు అంచనాలకు మించి వేగంగా తగ్గుతోందని, అందుబాటులో ఉన్న నీటిని సాధ్యమైనంత ఎక్కువగా నిల్వ చేసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు తెలిపారు. రైతులు కూడా నీటి వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గోదావరిలో 3 టీఎంసీల నీటి నిల్వకు ప్రయత్నం

గోదావరిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వీలైనంత వరకు 3 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. అవసరమైతే మరో అర మీటరు మేర నీటి నిల్వ స్థాయిని పెంచి, గోదావరిలోనే నీటిని భద్రపరిచే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. భవిష్యత్తులో నీటి కొరత తీవ్రం కాకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

పలు జిల్లాలకు గోదావరి నీరు

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు సూర్యాపేట, వరంగల్ జిల్లాలకు కూడా మిషన్ భగీరథ ద్వారా గోదావరి నీటిని అందించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తుమ్మల వెల్లడించారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఎల్ నినోతో వాతావరణ మార్పుల ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని, దీని కారణంగా వేడిగాలులు, వర్షాభావ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంపైనా ఈ ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. వాతావరణంలో అసమతుల్యత వ్యవసాయ రంగంతో పాటు ప్రజల ఆరోగ్యం, పశుపక్ష్యాదులపై కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చున్నారు. భవిష్యత్తులో బస్రా వంటి ప్రాంతాల్లోనూ నీటి లభ్యతకు సంబంధించి తీవ్రమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.

రైతులు పంటల ఎంపికలో జాగ్రత్త

## భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది: ఎంపీ రఘునందన్

మొదటిపేజీ తరువాయి

భారతదేశం అంటేనే గొప్ప సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరూ ఒక్కచోట చేరడం సంతోషకరమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా టైర్-2 నగరాల్లోనూ అలయ్ బలయ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా కలిసి మెలిసి ఉండటమే అలయ్ బలయ్ స్ఫూర్తి అని చెప్పారు. ఇస్లామిక్ దేశాలైన గల్ఫ్ దేశాల్లోనూ బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు దేశాలు మారినా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అభిమానం తగ్గడం లేదని ఎంపీ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతి విస్తరిస్తుండటం మనకు గర్వకారణమని అన్నారు. కుల, మత భేదాలు పక్కనపెట్టి ప్రజల మధ్య ఆత్మీయతను పెంచే కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

## "మన్ కీ బాత్"కి 12 ఏళ్లు.. ప్రధాని మోడీ భావోద్వేగ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీ నెల నిర్వహించే రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్" 12 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ ప్రయాణం స్ఫూర్తిదాయకం మోడీ అభివర్ణించారు. దేశంలోని సామాన్య ప్రజలు చేస్తున్న అసాధారణ సేవలను గుర్తించి, వారి కృషిని దేశ ప్రజలకు పరిచయం చేయడానికి ఈ కార్యక్రమం గొప్ప అవకాశంగా నిలిచిందని అన్నారు. ఇన్నేళ్లుగా తనకు ఆప్యాయత, ఆదరణ చూపిన శ్రోతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 25న మన్ కీ బాత్ 139 వ ఎపిసోడ్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం 2014, అక్టోబర్ 3న విజయదశమి సందర్భంగా ప్రారంభమైంది. ఆకాశవాణి, దూరదర్శన్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు చేరువైంది.

తాజా మన్ కీబాత్ ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా దేశ ప్రజల కృషిని దగ్గరగా తెలుసుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. తనకు మన్ కీ బాత్ అనేది ప్రజలకు సేవ చేసుకునే తీర్థయాత్రతో సమానమని వివరించారు. సమాజం, దేశం కోసం నిస్వార్థంగా పనిచేసే వ్యక్తులే నిజమైన తీర్థక్షేత్రాల వంటి వారని వ్యాఖ్యానించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎంతోమంది అసాధారణమైన పనులు చేస్తున్నప్పటికీ, వారి సేవలు తరచుగా సమాజం దృష్టికి రావడం లేదని అన్నారు. అలాంటి వ్యక్తుల స్ఫూర్తిదాయక కథనాలను మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజల ముందుకు తీసుకురాగలుగుతున్నామని అన్నారు. దేశ ప్రజల కష్టపడి పనిచేసే తత్వం, ధైర్యం, నిబద్ధత, అంకితభావం, సేవాస్ఫూర్తిని గౌరవించడానికి మన్ కీ బాత్ వేదికగా నిలుస్తోందని మోదీ చెప్పారు. గత 12 ఏళ్లుగా శ్రోతలు చూపిస్తున్న ప్రేమ, అప్యాతయ తనకు వెలకట్టలేని సంపద అని మోడీ అన్నారు.

## తుపాను ముప్పును సమర్థంగా ఎదుర్కొందాం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అర్నబ్ తుపాను ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ నెల 28న బాపట్ల- విశాఖ మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉండటంతో ముందస్తు సన్నద్ధతపై సీఎం సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, జిల్లా కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులు, వ్యవసాయం, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమీక్షలో ఎఓప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. సహాయక చర్యల కోసం 10 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు. ఈనెల 26న ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27న అతి తీవ్ర తుపానుగా అర్నబ్ బలపడే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా సుమారు 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. కోనసీమ-యానాం-కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలనూ పరిశీలిస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా.. కొన్ని సందర్భాల్లో వాటి వేగం 140 కిలోమీటర్లకు చేరవచ్చని హెచ్చరిస్తున్నారు. ఈనెల 27న ఉదయం నుంచే తీర ప్రాంతాల్లో గాలుల తీవ్రత పెరిగే సూచనలున్నాయని అధికారులు సీఎంకు వివరించారు.

## జర్మనీ సంస్థలకు వ్యూహాత్మక కేంద్రంగా భారత్

మొదటిపేజీ తరువాయి

బెర్లిన్: భారత్‌ను కీలక వినియోగదారుల విపణిగానే కాకుండా తయారీ, పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ), ఆవిష్కరణలకు ఒక వ్యూహాత్మక కేంద్రంగా జర్మనీ కంపెనీలు పరిగణిస్తున్నాయని భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. జర్మనీలో రెండు రోజుల పర్యటన ముగించుకున్న అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. సీమెన్స్ హెల్త్‌కేర్, బెర్టెల్స్‌మాన్ ఇన్వెస్ట్‌మెంట్, ఫోక్స్‌వ్యాగన్, స్కోడా వంటి కంపెనీల ప్రతినిధులతో పలు ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో సుమారు 2000 జర్మనీ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను పెంచే మార్గాలపై చర్చించేందుకు మంత్రి ఇక్కడికి వచ్చారు. రెండు దేశాల మధ్య సంబంధాలు కేవలం వస్తు, సేవల వాణిజ్యానికే కాకుండా.. నైపుణ్యం, ఆవిష్కరణలు, అభివృద్ధి, తయారీలో పరస్పర సహకారానికి మార్గం చూపుతాయని అన్నారు. మరిన్ని పెట్టుబడులు, పారిశ్రామిక సహకారం, పరిశోధన, అభివృద్ధి దిశగా ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మార్చడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమన్నారు.'ప్రపంచ మార్కెట్లలో ఖర్చులను తగ్గించుకుని, మరింత పోటీతత్వాన్ని సాధించడం అనేది నేడు జర్మన్ పరిశ్రమ ముందున్న అతిపెద్ద సవాలు.. అందువల్ల వాళ్లు భారత్‌లో తయారీపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. భారత్‌లో ఇప్పటికే పెద్ద యెత్తున ఉన్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీలు)లో లక్షలాది మంది ప్రతిభావంతులైన యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తామని దాదాపు ప్రతి కంపెనీ చెబుతోంద'ని ఆయన వివరించారు. జర్మనీ కంపెనీలు గణనీయమైన విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నాయని, దాదాపు 2-5 ఏళ్లలో తమ కార్యకలాపాలను రెట్టింపు లేదా మూడింతలు చేయాలని చాలా కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని తెలిపారు.

## సంస్కృతి చారి ట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ రంగ రాజన్ శ్రీనివాసన్ సార్, శ్రీమాతి అనురాధ మేడం గత 18సంవత్సరాలు పెద ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నారు..

తెలుగు రాష్ట్రాల ప్రజల మనోభవాలను గెలుచుకొని సంస్కృతి చారిటబుల్ ట్రస్ట్ వారు మా కుటుంబం మీద ఉన్న గౌరవంతో మా యట్నక్క కోరికను మన్నించి మా అమ్మ గారైన శ్రీమతి కీ"శే" బుచ్చమ్మ గారి 23వ వర్ధంతి సందర్భంగా మా ఎర్రగడ్డ తండ గ్రామంలో సోమ్లా నాయక్ వారి కుమారులు బానోతు హట్య నాయక్,శ్రీనివాస్,మరియు వారి మనవళ్ళు ప్రవీణ్ కుమార్,ప్రశాంత్ కుమార్ రాహుల్ రాజ్ అర్జున్ తేజ్ మరియు వారి అల్లులు మోతిలాల్,అర్జు కుటుంబ సభ్యులు ఇతర గ్రామాలకు కూడా వైద్య బృందంచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు..

అందరికీ కావలసిన వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన 100 రకాల ఉచిత మెడిసిన్ మరియు సంవత్సరానికి సరిపడా మెడికల్ కిట్స్ ను 1000మందికీ ఉచితం ఇవ్వడం జరిగింది.

ఎర్రగడ్డ తండ,దుబ్బతండ, కొత్తూరు, నర్సింహులగూడెం గ్రామ ప్రజలు అందరికి

ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మన గ్రామ పంచాయతీ



ప్రజల కోసం మీచీ లేబరేటరీ వారు బాధ్యత తీసుకొని శ్రీ షేక్ ఖాజా అండ్ శ్రీనివాసన్,అండ్ పవన్,

నరసింహ రావు

సత్యగారు,నందన్ శ్రీనాథ్ శ్రీకాంత్, శర్మ , అమర్,

డాక్టర్లు అశోక్, కళ్యాణ్ , నిషా ,

విజయ్ చందర్,

శ్రీనివాస్ రావు ,సాయి కుమార్ వారి వైద్య బృందం అండ్



తదితరులు వచ్చి వాలంటీర్లుగా వచ్చి ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్రు నాయక్ జు:శ గ్రాజ,రమేశ్ గూగులోత్, శ్రీను , శ్రీనివాస్ రెడ్డి , నీలకంఠం,

రాజు ,రంగ, లింగయ్య ,

ఈ వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు..

ఇట్లు శ్రీమతి బుచమ్మ గారి కుటుంబ సభ్యులు.

## కమలంలో వికసిస్తున్న కోమలి.. దీజీవీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియామకం!

భారతీయ జనతా యువ మోర్చా (దీజీవీ) జాతీయ ఉపాధ్యక్షురాలిగా కోమలి మాళోత్ నియామకం



భారతీయ జనతా యువ మోర్చా (దీజీవీ) జాతీయ ఉపాధ్యక్షురాలిగా కోమలి మాళోత్‌ను జాతీయ కమిటీ నియమించింది.

ఈ సందర్భంగా తనకు ఈ కీలక బాధ్యతను అప్పగించిన జాతీయ నాయకత్వానికి, జాతీయ కార్యవర్గానికి కోమలి మాళోత్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

కోమలి మాళోత్ నియామకం పట్ల ఆమె అభిమానులు, అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బీసీ 'కులసంఘాల రౌండ్ టేబుల్ సమావేశనికి. ముఖ్య అతిత గా హాజరై ప్రసంగించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె.రామాంజనేయులు గౌడ్



మన మహతి న్యూస్ ప్రతినిధి. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో.

వీరబద్రియ కుల సంఘం భవనంలో సుబ్బయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి. ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన..బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర రామాంజనేయులుగౌడ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణనలో ఓబీసీ కాలమ్ ఏర్పాటు -- ప్రతి కులానికి యూనిక్ కోడ్ కేటాయింపు కోసం బీసీ కుల సంఘాలన్నీ సమిష్టిగా ముందుకెళ్లి బిసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని వారు మాట్లాడారు

ప్రధాన నాలుగు డిమాండ్లు

కచ్చితమైన కుల గణన (అక్యురేట్ క్యాస్ట్ సెన్సస్ ) నిర్వహించాలి

ఎక్కస్టులై ప్రత్యేక ఓబీసీ కలం (సెపరేట్ ఓబీసీ కాలమ్ ) ఏర్పాటు చేయాలి

ప్రతి కులానికి ప్రత్యేక డ్రాప్‌డౌన్ మెనూ (డ్రాప్ డౌన్ మెనూ ) ఏర్పాటు చేయాలి

ప్రతి కులానికి ప్రామాణిక కుల కోడ్ (స్టాండర్డ్ క్యాస్ట్ కోడ్ ) కేటాయించాలి...

ఈ నాలుగు డిమాండ్లతో కూడిన ఓబీసీ కాలమ్ జనగణన జరిగినప్పుడే ఖచ్చితమైన లెక్కలు. సమాన హక్కులు బీసీల సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయని వారు మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ప్రొఫెసర్ అక్కల బాబు గౌడ్ బీసీ చైతన్య వేదిక అధ్యక్షులు వంగఅరుణ్ కుమార్ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కోశాధికారి రంగప్ప యాదవ సత్యశీల సాగర్ వెంకటస్వామి వాల్మీకి చుక్క శివ. లక్ష్మా యాదవ్ తదితర బీసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## మాగనూరు ఎస్ ఐ మహేందర్ రెడ్డి కి మాగనూర్ మండల కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

మన మహతిని ప్రతినిధి నారాయణపేట జిల్లా మాగనూర్ మండలం.

నూతనంగా మాగనూరు మండలంలో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్నటువంటి కే మహేందర్ రెడ్డి కి మాగనూరు మండల కాంగ్రెస్ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు




ఈరోజు మాగనూరు మండలంలోని పోలీస్ స్టేషన్లో కే మహేందర్ రెడ్డి గారిని శాలువాలతో సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాం రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం మాగనూర్ సత్యప్ప కొత్తపల్లి శంకర్ నేరేడు నాగరాజ్ ఆంజనేయులు మరియు మిగతా కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొనడం జరిగింది

## మహిళ సమాఖ్య భవనానికి భూమి పూజ కార్యక్రమం..

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మాగనూరు మండలం.

తెలంగాణ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం

మాగనూరు మండలంలోని గురు రావులింగంపల్లి గ్రామపంచాయతీలో ఆదివారం.మహిళా సమాఖ్య బిల్డింగ్ భూమి పూజ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో



కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివరాం రెడ్డి మాట్లాడుతూ . ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామపంచాయతీలో జరుపుకోవాలని వాకిటి శ్రీహరి సమక్షంలో ఉన్నటువంటి అన్ని గ్రామ పంచాయతీలు అభివృద్ధి జరగాలని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ గౌడ నేరేడుగం నాగరాజ్ గురు రావు లింగంపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి ఉప సర్పంచ్ ఆంజనేయులు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ సర్పంచ్ కుమారుడు వెంకటేష్ గౌడ్ అశోక్ గౌడ్ రాజు గౌడ్ ఆంజనేయులు తాలంకేరి నర్సింలు మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

## మక్తల్ పట్టణ పరిశుద్యం పై బిఆర్ఎస్ పోరుబాట

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

మక్తల్ పట్టణం లో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి 10 లక్షల వ్యయంతో అత్యంత సుందరీకరంగా బస్టాండ్ ఆవరణ లో నిర్మించిన లవ్ మక్తల్



బోర్డు వద్ద అపరిశుభ్రంగా చెత్త చెదారం తో నిండిన మక్తల్ పురపాలక పాలక మండలి పట్టించోకూడా ఉండటం తో ఈ రోజు మక్తల్ పట్టణ బి ఆర్ ఎస్. పార్టీ పరిశు ధ్ద కార్యక్రమం నిర్వహించింది ఈ సందర్భంగా బి ఆర్ ఎస్. నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహ గౌడ్ మరియు మాజీ పట్టణ బి ఆర్ఎస్. అధ్యక్షుడు చిన్న హనుమంత్ మాట్లాడుతూ మక్తల్ మున్సిపాలిటీ పరిశుద్యం లో వెనకబడి పోయింది అని మక్తల్ మున్సిపాలిటీ కమిషనర్ కు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా ఉన్నారని ఇప్పుడైనా కమిషనర్ క్లీన్ అండ్ గ్రీన్ పై దృష్టి పెట్టాలని కోరారు లేని పక్షం లో ఆందోళన కార్యక్రమం కు పిలుపు ఇస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జుబ్బైర్ పాషా,మాజీ బి ఆర్ ఎస్ యువజన అధ్యక్షుడు గవినోళ్ల నర్సింహరెడ్డి మాజీ కౌన్సిలర్ లు అన్వర్ హుస్సేన్,జగ్గలి రాములు,మొగులప్ప,టేకులపల్లి సర్పంచ్ శ్రవణ్ కుమార్,మాజీ ఎంపిటిసి ఆశిరెడ్డి, ఈశ్వర్ యాదవ్ ,శివ రెడ్డి,కుమ్మరి రవి,సాదిక్, జుట్ల సాగర్,చందపురం అశోక్ గౌడ్, మన్నన్,బాల్చేడ్ రాజు, వనకర్ రాజు, గుంటి రఘు,విభూతి మారెప్ప,కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.....

## మాగనూరు నూతనంగా నిధులు నిర్వహించిన ఎస్ఐ కి శుభాకాంక్షలు.

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మాగనూరు మండల

కేంద్రంలో మాగనూరు పి ఎస్ కొత్తగా వచ్చిన ఎస్ ఐ సార్ కు ఉమ్మడి మాగనూరు మండల పాక్స్ చైర్మన్ కొత్తపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ బాబు, అమ్మపల్లి సర్పంచ్ నర్సింలు, గురవు లింగంపల్లి సర్పంచ్ వెంకటయ్య గౌడ్




అదేవిధంగా మాగనూర్ మండల యూత్ అధ్యక్షులు పల్లె మారెప్ప పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్ ఏగునుర్ వెంకటేష్, కురువ మారెప్ప ,అచ్చంపేట పరుషరాములు కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పట్టభద్రుల చూపు కాంగ్రెస్ వైపే! -

### పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు




న్యూ శాయంపేట, అక్టోబర్ 25, :

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు 31వ డివిజన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు ముమ్మరం చేశారు.

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలోనే చేపట్టిందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిరుద్యోగ యువత కలలను సాకారం చేసే దిశగా గ్రూప్-1, 2, 3, 4, ఎస్ఐ, కానిస్టేబుల్, ఆరోగ్య శాఖ, ఇంజనీరింగ్ తదితర శాఖల్లో ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

ప్రతి అర్హుడైన పట్టభద్రుడిని కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించి కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ ఇంచార్జి మార్క విజయ్, డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్, మాజీ అధ్యక్షులు సురేందర్, ముప్ప వేణు, డివిజన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి మామిండ్ల సురేష్, పిండి రమేష్, కనుకుంట్ల కృష్ణ, మంద సునీల్, బొల్లెన పున్నం, వెనుకంటి బాలకృష్ణ, వెల్దండి రాజేష్, గోపు సుధాకర్ తదితర సీనియర్, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏదులాపురంను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం.. ఇప్పటికే రూ. 75.50 కోట్ల నిధులు మంజూరు

### ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి గారు

ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు తెలిపారు. ఈరోజు పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మంత్రి గారు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.





ఈ సందర్భంగా రూ. 38 కోట్లతో మద్దులపల్లి నుంచి గొల్లగూడెం రోడ్డు వరకు చేపట్టనున్న నాలుగు లైన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్, డివైడర్, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులతో పాటు రూ. 1 కోటి వ్యయంతో చేపట్టిన జంక్షన్ల అభివృద్ధి పనులను మంత్రి గారు ప్రారంభించారు.

అనంతరం మంత్రి పొంగులేటి గారు మాట్లాడుతూ మద్దులపల్లి నుంచి గొల్లగూడెం నాలుగు లైన్ల రహదారి నిర్మాణం పూర్తయితే ఏదులాపురం ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం రూ.75.50 కోట్ల నిధులను మంజూరు చేసిందని, మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నామనిపేర్కొన్నారు. ఇప్పటికే సుమారు రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు కేటాయింపులు జరిగాయని, రహదారులు, డ్రైనేజీలు, జంక్షన్ల అభివృద్ధి తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి పట్టణ ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు.. రానున్న రోజుల్లో నీటి లభ్యతపై అనిశ్చితి నెలకొనే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఏదులాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

### డా"బి.ఆర్ అంబేద్కర్-సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి!

### దైవ సేవకుల ప్రార్థనలతో మున్సిపల్ చైర్మన్ ఎన్నికల ప్రచారం ప్రారంభం!

మన మహతి న్యూస్ : తిరువూరు న్యూస్.26

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపాలిటీలో బహుజన సమాజ్ పార్టీ మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్ల,ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తిరువూరు బోసు బొమ్మ సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం దైవ సేవకులు ప్రార్థనలతో ప్రచారాన్ని ప్రారంభించిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమాన్ని బోసు బొమ్మ సెంటర్ మరియు చింతల కాలనీ 16.వ వార్డుల లో చైర్మన్ అభ్యర్థి భ్రమరాంబ 16.వ వార్డు కౌన్సిలర్ ఇక్కిరాల రాంబాబు



కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి భ్రమరాంబ మాట్లాడుతూ మన బహుజనుల బతుకులు మారాలంటే తిరువూరు మున్సిపాలిటీ కార్యాలయం పై బహుజన సమాజ్ పార్టీ జెండా ఎగరవేయాలని 28,వార్డుల ప్రజలు ఓట్లు వేసి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. చింతల కాలనీలో సరైన రోడ్డులు లేక డ్రైనేజీలు లేక ప్రజల ఇబ్బందులను చూశారు బహుజన సమాజ్ పార్టీని మునిసిపల్ చైర్మన్ గా కౌన్సిలర్లుగా గెలిపిస్తే ఒక్క చింతల కాలనీ కాదు 28,వార్డులలో కూడా ప్రజల పక్షాన నిలబడి ప్రసంగించి పోరాడి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగవరపు దేవా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ,రామకృష్ణ రాష్ట్ర నాయకులు,మల్లాది అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు,పత్తిపాటి మల్లయ్య తిరువూరు నియోజవర్గ అధ్యక్షులు, పొరపాటి కృష్ణ,మార్తపూడి నాగరాజు,కాటూరి రఘు, వెంకట్రావు ఏ.కొండూరు అధ్యక్షులు,తేళ్లూరి అర్జున్ రావు,శివమణి విసన్నపేట జడ్పిటిసి అభ్యర్థి,చైర్మన్ కు అభ్యర్థి మద్దతుదారుడు దళిత సామాజికవేత్త,ఆంధ్రగ వెట్రి కళగం పార్టీ ఆశయ సాధనకర్త, తమిళనాడు బైక్ యాత్ర రథసారథుడు మెహర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష మెజారిటీ టార్గెట్-మంత్రి నారాయణ త్రిశూల వ్యూహం

- నెల్లూరు మేయర్ పీఠమే లక్ష్యంగా కూటమి దూకుడు.
- ప్రత్యర్థుల డిపాజిట్ల గల్లంతే టార్గెట్
- రూప్ కుమార్ యాదవ్ గెలుపు కోసం మంత్రి ప్రత్యేక కార్యాచరణ.
- డివిజన్ల వారీగా ప్రచారానికి పదునుపెడుతున్న నారాయణ



నెల్లూరు నగరపాలక సంస్థలో మేయర్ పీఠాన్ని భారీ మెజారిటీతో కైవసం చేసుకోవడమే లక్ష్యంగా మంత్రి పొంగూరు నారాయణ పక్కా ఎన్నికల వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. లక్షకు పైగా మెజారిటీని లక్ష్యంగా నిర్దేశించుకుని, ప్రత్యర్థి పార్టీకి గట్టి షాక్ ఇవ్వాలనే పట్టుదలతో ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మంత్రి తన సొంత ఎన్నికను తలపించే స్థాయిలో ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్నారు.

ఒకవైపు కుటుంబ సభ్యులతో రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తూనే,మరోవైపు రోజుకు సుమారు 15 డివిజన్లలో ఆత్మీయ సమావేశాలు, ముఖ్య నేతలతో భేటీలతో బిజీగా గడుపుతున్నారు. డివిజన్ల వారీగా రాజకీయ పరిస్థితులు, అభ్యర్థుల బలాబలాలు, స్థానిక సమస్యలు, ఓటర్ల స్పందనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రచారంలో ఎక్కడా అలసత్వానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు.

ఎన్నికల ప్రచారాన్ని మూడు ప్రధాన కోణాల్లో ముందుకు తీసుకెళ్తున్నారు. మొదటిది.. కుటుంబ సభ్యులతో ప్రజల్లోకి వెళ్లి ఓటర్లను నేరుగా కలవడం. రెండోది డివిజన్ల వారీగా నేతలు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రచారాన్ని ఉధృతం చేయడం. మూడోది మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్‌తో పాటు జనసేన, బీజేపీ అభ్యర్థుల విజయానికి అవసరమైన రాజకీయ సమీకరణాలను బలోపేతం చేయడం. ఈ త్రిముఖ కార్యాచరణతో నగరంలో కూటమి ప్రచారానికి మరింత ఊపు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

రూరల్ నియోజకవర్గంలోనూ కూటమి ప్రచారం వేగం పెంచుకుంది. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, ఎంపీ, మేయర్ అభ్యర్థి వేర్వేరుగా ప్రచార కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళు తున్నారు. డివిజన్ల వారీగా ఓటర్లను కలుస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నగరంతో పాటు రూరల్‌లోనూ సమన్వయంతో పనిచేసేలా మంత్రి వ్యూహరచన చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఎన్నికల్లో కేవలం ప్రచార హడావుడే కాకుండా, ప్రతి డివిజన్‌లో సమర్థమైన క్షేత్రస్థాయి యంత్రాంగం పనిచేయాలన్నది మంత్రి లక్ష్యంగా కనిపిస్తోంది. ముఖ్య నేతలతో సమీక్షలు, కార్యకర్తలతో సమావేశాలు, అభ్యర్థులతో సమన్వయం ద్వారా ప్రచారాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. జనసేన, బీజేపీ అభ్యర్థుల విజయానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ కూటమి ఐక్యతను క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నారు.

మరోవైపు, ఈ సమన్వయపూర్వక ప్రచారంతో వైఎస్ఆర్సీపీపై ఒత్తిడి పెంచాలన్నది మంత్రి వ్యూహంగా కనిపిస్తోంది. లక్ష మెజారిటీ లక్ష్యంగా మంత్రి నారాయణ వేస్తున్న అడుగులు, డివిజన్ల వారీగా సాగుతున్న ప్రచారం, మేయర్ అభ్యర్థి గెలుపుపై పెడుతున్న ప్రత్యేక దృష్టి నెల్లూరు నగర రాజకీయాల్లో ఎన్నికల వేడిని మరింత పెంచుతున్నాయి.

# మేయర్ అభ్యర్థి రూప్ ను గెలిపించండి,,,

**-- నెల్లూరు 21, 24వ డివిజన్లలో కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ఎన్నికల ప్రచారం**

**-- మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ గారి కృషితో వేల కోట్ల నిధులతో రోడ్లు, పార్కులు, పాఠశాలల అభివృద్ధి**

**-- దోమల సమస్య పరిష్కారానికి క్లోజ్డ్ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి**

**-- అనుభవజ్ఞుడు, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే మేయర్ అభ్యర్థి శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారిని సైకిల్ గుర్తుపై గెలిపించాలని పిలుపు**

**-- 24వ డివిజన్ టీడీపీ అభ్యర్థి శ్రీమతి ఊటుకూరు చందూప్రియ గారిని సైకిల్ గుర్తుపై, 21వ డివిజన్ జనసేన అభ్యర్థి శ్రీమతి గునుకుల విజయలక్ష్మి గారిని గ్లాస్ గుర్తుపై గెలిపించాలని విజ్ఞప్తి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి నెల్లూరు అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరు 24వ డివిజన్ పరిధిలోని చిల్డ్రన్స్ పార్కులో 21వ డివిజన్ కార్పొరేటర్ కూటమి అభ్యర్థి శ్రీమతి గునుకుల విజయలక్ష్మి గారు (జనసేన), 24వ డివిజన్ కార్పొరేటర్ కూటమి అభ్యర్థి శ్రీమతి ఊటుకూరు చందూప్రియ గారి (తెలుగుదేశం) తరఫున ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు మేయర్ కూటమి అభ్యర్థి శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారితో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



### మంత్రి కృషితో నెల్లూరుకు కొత్త రూపు

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ గారికి నెల్లూరుపై అపారమైన అభిమానమని, అమరావతిపై ఉన్న అభిమానాన్ని మించి నెల్లూరుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రోడ్లు, పార్కులు, పాఠశాలలు వంటి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తూ నెల్లూరు నగర రూపురేఖలను మారుస్తున్నారని, నెల్లూరు రూరల్, సిటీ ప్రాంతాల్లో ఈ మార్పు ప్రజల కళ్ల ముందే కనిపిస్తోందని చెప్పారు. దోమల సమస్య ప్రజలకు ఇబ్బందిగా మారిన నేపథ్యంలో, ఆ సమస్యను తగ్గించేందుకు క్లోజ్డ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

### పట్టుదలతో అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తున్న ఎమ్మెల్యే

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు ఒక పనిని చేపడితే అది పూర్తయ్యే వరకు వదిలిపెట్టరని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ప్రశంసించారు. ఇందుకు ఉదాహరణగా నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాలెం కలుజుపై నూతనంగా నిర్మించిన వంతెనను ప్రస్తావించారు. ఈ వంతెన నిర్మాణం కోసం ఎమ్మెల్యే గారు పట్టుదలతో కృషి చేశారని, అవసరమైన నిధులు సమకూర్చుకుని పనులు పూర్తి చేయించారని తెలిపారు. 2026 అక్టోబర్ 2న ఈ వంతెన అధికారికంగా ప్రారంభమైందని పేర్కొన్నారు. మంత్రి శ్రీ పొంగూరు నారాయణ గారి సహకారం, ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి పట్టుదలతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే ప్రజాప్రతినిధుల లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

### అనుభవజ్ఞుడైన నాయకుడు రూప్ కుమార్ యాదవ్ గారు

నెల్లూరు మేయర్ కూటమి అభ్యర్థి శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారు 2005లో కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారని, కార్పొరేషన్‌లో వివిధ బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఆయనకు ఉందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు గుర్తుచేశారు. ఇటీవల ఇన్‌చార్జి మేయర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ప్రజల్లో నుంచి, మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నాయకుడిగా ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమయంలో ఫోన్ చేసినా స్పందించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉండే నాయకత్వం అవసరమని అన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి మేయర్‌గా గెలిపించాలని కోరారు. చిల్డ్రన్స్ పార్కును మరింత అభివృద్ధి చేయాలన్నా ఆయనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### కూటమి అభ్యర్థులను గెలిపించాలి

24వ డివిజన్ కూటమి అభ్యర్థి శ్రీమతి ఊటుకూరు చందూప్రియ గారిని సైకిల్ గుర్తుపై, 21వ డివిజన్ కూటమి అభ్యర్థి శ్రీమతి గునుకుల విజయలక్ష్మి గారిని జనసేన గ్లాస్ గుర్తుపై గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు అన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన అభ్యర్థులంతా సమన్వయంతో ఒక బృందంగా పనిచేస్తూ నెల్లూరు అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు.

పార్కులో నిత్యం తిరిగే ప్రజలకు, పరిసర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు ఏవైనా సమస్యలు ఎదురైతే తమ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లవచ్చని, అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని పేర్కొన్నారు. నెల్లూరు నగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలంటే మేయర్ అభ్యర్థి శ్రీ రూప్ కుమార్ యాదవ్ గారితో పాటు కార్పొరేటర్ అభ్యర్థులు శ్రీమతి ఊటుకూరు చందూప్రియ గారు, శ్రీమతి గునుకుల విజయలక్ష్మి గారిని గెలిపించాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ప్రజలను కోరారు.

# చేగుంటలో కాలుష్యంపై ఎమ్మెల్యే సీరియస్

### ఇష్టనుసారంగా వ్యవహారిస్తే ఊరుకునేది లేదు





గ్రామీణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. చేగుంట మండల కేంద్రంలోని జీవిక ఇండస్ట్రీ నుంచి వెలువడుతున్న కాలుష్యంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

గతంలో చిన్న స్థాయిలో ఉన్న జేకే ఇండస్ట్రీ ప్రస్తుతం సుమారు 10 నుంచి 15 ఎకరాల విస్తీర్ణానికి విస్తరించిందని ఎమ్మెల్యే తెలిపారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న నల్లటి పొగ, దుమ్ముతో చుట్టుపక్కల ఏడు నుంచి ఎనిమిది గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వెలువడే పొగ, దుమ్ము ఇళ్లలోకి చేరుతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

### ప్రాణంతకంగా మారిన విశావాయువు

పరిశ్రమ కాలుష్యం కారణంగా చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందనే భయాలు ప్రజల్లో ఉన్నాయని కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గాలి నాణ్యత దెబ్బతినడంతో పాటు భూగర్భ జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందన్న ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయని తెలిపారు. పరిశ్రమకు భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు సైతం తలెత్తుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఇలాంటి సమస్యలతో ఇబ్బందులు పడటం ఆందోళనకరమన్నారు.

### గ్రామీణ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వద్దు

చేగుంట పరిసర ప్రాంతాలు గ్రామీణ ప్రాంతాలని, హైదరాబాద్ పరిసరాల్లోని పారిశ్రామిక ప్రాంతాల మాదిరిగా తీసి చూడకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం గ్రామాల్లో నివసించే ప్రజలు, చిన్నారులు, పాఠశాలలపై ప్రభావం చూపకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జీవిక ఇండస్ట్రీ విస్తరణకు అవసరమైన అనుమతులు పొందిందా? కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తోందా? పర్యావరణ అనుమతులు ఉన్నాయా? ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారా? అనే అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

### అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమల శాఖ అధికారులు వెంటనే స్పందించి వీజిక ఇండస్ట్రీ పరిసర గ్రామాల్లో పర్యటించాలని ఎమ్మెల్యే కోరారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ, దుమ్ము క్షేత్రాన్ని పరిశీలించడంతో పాటు గాలి నాణ్యత, భూగర్భ జలాల పరిస్థితిపై శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరిశీలనలో నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సమస్యకు పరిష్కారం చూపాలని కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

### కాలుష్యం ప్రాణంతకం కాకముందే చర్యలు తీసుకోవాలి

# ముదిరాజులను 'బీసీ-ఏ'లోకి మార్చాలి

### కావలి ప్రభు ముదిరాజ్ డిమాండ్

రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీకి విద్యా, ఉద్యోగ



అవకాశాల్లో తగిన ప్రాధాన్యత లభించాలంటే వారిని 'బీసీ–డి' గ్రూప్ నుండి 'బీసీ–ఏ'లోకి మార్చాల్సిందేనని కావలి ప్రభు ముదిరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ముదిరాజ్ సమాజంలోని పేద ప్రజలు విద్యా, ఉద్యోగ రంగాలలో తీవ్రంగా వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి పాలనలోనే ముది రాజులను బీసీ–డి నుంచి బీసీ–ఏలోకి మార్చే ప్రక్రియ ప్రారంభమైందని గుర్తుచేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ మార్పును అమలు చేయాలని కోరారు. రాబోయే కేబినెట్ సమావేశంలోనే దీనిపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభు ముదిరాజ్ కోరారు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ముదిరాజులకు మాత్రమే తీవ్ర అన్యాయం జరుగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ముదిరాజులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఒకవేళ ఈ ప్రక్రియను అడ్డుకోవడానికి ఎవరైనా కుట్రలు చేస్తే వారి యత్నాలను తిప్పికొడుతూ ఎంతటి నిరాహార దీక్షకైనా సిద్ధంగా ఉన్నానని ఆయన హెచ్చరించారు. ముదిరాజులందరూ ఐక్యంగా పోరాడి తమ హక్కు అయిన రిజర్వేషన్ సౌకర్యాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

# వృద్ధుడిపై ట్రాఫిక్ పోలీసుల దురుసు ప్రవర్తన

### 74 ఏళ్ల వృద్ధుడిని అసభ్య పదజాలంతో దూషించారంటూ ఆరోపణలు

### వాహనం తాళం చెవి, సెల్‌ఫోన్ లాక్కున్నారని కుటుంబ సభ్యుడి ఆవేదన

### మెట్టుగూడ చౌరస్తాలో ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని విజ్ఞప్తి

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మెట్టుగూడ చౌరస్తాలో 74 ఏళ్ల వృద్ధుడితో చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఆర్ ఏఎస్ఐ ఎం. మహేందర్ అసభ్య పదజాలంతో మాట్లాడినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఓ యువకుడు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడంతో పోలీసుల ప్రవర్తనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



### వృద్ధుడితో అలా మాట్లాడటం సమంజసమేనా.?

యువకుడు వెల్లడించిన సమాచారం ప్రకారం, మెట్టుగూడ చౌరస్తాలో తన 74 ఏళ్ల తండ్రితో విధుల్లో ఉన్న ఏఆర్ ఏఎస్ఐ ఎం. మహేందర్ మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని ఆరోపించాడు. పోలీసు అధికారి విధుల్లో ఉన్నప్పటికీ ప్రజలతో గౌరవంగా మాట్లాడటం కనీస బాధ్యత అని, ముఖ్యంగా వృద్ధుల పట్ల సంయమనం, మర్యాద పాటించాలని పేర్కొన్నాడు. తన తండ్రిని అసభ్య పదజాలంతో దూషించారని, వాహనం తాళం చెవి, సెల్‌ఫోన్‌ను లాక్కున్నారని ఆరోపిస్తూ ఉన్నతాధికారులు స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరాడు.

అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వీడియో, పోలీసుల వివరణ, ఇతర ఆధారాలు స్వతంత్రంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఆరోపణల్లోని వాస్తవాలను విచారణ ద్వారా తేల్చాల్సిన అవసరం ఉంది.

### రాత్రివేళ ఆటోల్లో టిఫిన్ సెంటర్లు.. వసూళ్ల ఆరోపణలపై విచారణ ఏదీ.?

మరోవైపు, మెట్టుగూడ చౌరస్తా పరిసరాల్లో రాత్రి సమయాల్లో ఆటోల్లో టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, ఒక్కో ఆటో నుంచి సుమారు రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో స్పెషల్ బ్రాంచ్ పోలీసుల సహకారం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి

పోలీసుల విధుల్లో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం కూడా అంతే ముఖ్యం. ట్రాఫిక్ నియంత్రణ పేరుతో ఎవరినీ అవమానించకూడదు. అదే సమయంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. కానీ ఆ చర్యలు నిబంధనలకు అనుగుణంగా, గౌరవప్రదంగా ఉండాలి.

మెట్టుగూడ ఘటనపై నగర ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు వీడియోను పరిశీలించి, వృద్ధుడి వాంగ్మూలాన్ని తీసుకుని, సంబంధిత పోలీసు అధికారి వివరణతో సహా అన్ని అంశాలను విచారించాలని స్థానికులు కోరుతున్నారు. ఆటోల్లో టిఫిన్ సెంటర్ల నిర్వహణ, అనుమతులు, అక్రమ వసూళ్ల ఆరోపణలపైనా సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజలకు సేవ చేయాల్సిన వ్యవస్థపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయడం కాకుండా పారదర్శకంగా విచారించి నిజానిజాలను వెల్లడించడమే ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుంది.

# ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,,

**-- బుచ్చిరెడ్డిపాళెం రూరల్‌లోని ఆరు గ్రామ పంచాయతీల్లో 'చెప్పాం.. చేస్తున్నాం' ఇంటింటి ప్రచారం**
**-- రేబాలలో రూ.5.85 కోట్లు, దామరమడుగులో రూ.4.80 కోట్లు, పెనుబల్లిలో రూ.4.17 కోట్లు, కాలయకాగళ్లులో రూ.2.03 కోట్లు, జొన్నవాడలో రూ.1.41 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులు**
**-- కాలయకాగళ్లులో రూ.89.99 లక్షలతో కోవూరు కాలువపై వంతెన, పెనుబల్లిలో సాదా బైనామా పట్టాలు, 200 ఎకరాలకు దారి హామీ**
**-- జడ్పీటీసీ అభ్యర్థి ఏటూరు శివరామకృష్ణారెడ్డి గారితో పాటు ఎంపీటీసీ తెలుగుదేశం కూటమి అభ్యర్థులను సైకిల్ గుర్తుపై గెలిపించాలని విజ్ఞప్తి**
**-- స్వతంత్ర అభ్యర్థిగా వేసిన నామినేషన్‌ను ఉపసంహరించుకునేందుకు అంగీకరించిన టీడీపీ నేత పెంచల ప్రసాద్**

కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు ఆదివారం ఉదయం బుచ్చిరెడ్డిపాళెం రూరల్‌లోని రేబాల--2, దామరమడుగు--1, దామరమడుగు--2, కాలయకాగళ్లు, పెనుబల్లి, జొన్నవాడ గ్రామ పంచాయతీల్లో 'చెప్పాం.. చేస్తున్నాం' ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం జడ్పీటీసీ కూటమి అభ్యర్థి శ్రీ ఏటూరు శివరామకృష్ణారెడ్డి గారితో పాటు ఎంపీటీసీ కూటమి అభ్యర్థులు శ్రీ గోరు రామిరెడ్డి గారు (రేబాల--2), శ్రీమతి దార అన్నపూర్ణ గారు (దామరమడుగు--1), శ్రీమతి మన్నెం సునీత గారు (దామరమడుగు--2), శ్రీమతి పేరం జానకమ్మ గారు (కాలయకాగళ్లు), శ్రీ సన్నపురెడ్డి లక్ష్మయ్య గారు (పెనుబల్లి), శ్రీమతి బూదూరు అరుణ గారు (జొన్నవాడ)లను సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

## సూపర్ సిక్స్ అమలు.. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో

ఎన్నికలకు ముందు చెప్పిన హామీలను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే గారు అన్నారు. గత ప్రభుత్వంలో అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుకుంటూనే సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచిన పింఛన్‌ను ప్రతి నెలా ఒకటో తేదీన, సెలవు అయితే ముందు రోజే అందిస్తున్నామని, తల్లికి వందనం, స్త్రీ శక్తి కింద ఉచిత బస్సు ప్రయాణం, మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, చేనేత, మత్స్యకార, ఆటో సేవలు అమలవుతున్నాయని తెలిపారు. రైతులకు 16 గంటల విద్యుత్ ఇస్తూ కరెంటు చార్జీలు పెంచకుండా చూస్తున్నామని, 'మీ భూమి మీ హక్కు' పేరుతో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందించామని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి తవ్వని కాలువల పూడికతీత, కనెక్టింగ్ బ్రిడ్జిలు, రోడ్ల మరమ్మతులు, పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టామని, మిగిలిన సీసీ డ్రెయిన్లు, రోడ్లను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. 'చేసేశాం' అని చెప్పడం లేదని, చెప్పిన ప్రతి పనినీ ఒకదాని తర్వాత ఒకటి పూర్తి చేస్తున్నామని అన్నారు. జడ్పీటీసీ అభ్యర్థి శ్రీ శివరామకృష్ణారెడ్డి గారు నీతి, నిజాయితీతో, అవినీతి రహితంగా అందరికీ అందుబాటులో ఉండే నాయకుడని పేర్కొన్నారు.

## రేబాలలో రూ.5.85 కోట్ల పనులు

రేబాల పంచాయతీలో ఇప్పటివరకు రూ.5.85 కోట్ల



విలువైన అభివృద్ధి, సంక్షేమ పనులు జరిగాయని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఇరిగేషన్ శాఖలో రూ.52.71 లక్షలు, పంచాయతీరాజ్‌లో రూ.1.65 కోట్లు, విద్యుత్ శాఖలో రూ.1.44 కోట్లు, ఆర్‌డబ్ల్యూఎస్‌లో రూ.1.09 కోట్లు వెచ్చించామని, సీఎంఆర్ఎఫ్ కింద పేదలకు రూ.13.14 లక్షలు అందించామని చెప్పారు. అధికారంలోకి రాగానే శివరామకృష్ణారెడ్డి గారిని ప్రతిష్టాత్మకమైన బుచ్చి బ్యాంక్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి గారు నియమించారని గుర్తుచేశారు. ఇరవై ఏళ్లుగా తవ్వని కాలువలను తవ్వి రైతులకు అండగా నిలిచామని, నీళ్లు పుష్కలంగా ఇవ్వడంతో రైతులందరికీ నాలుగు పంటలు పండాయని చెప్పారు.

## దామరమడుగులో రూ.4.80 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పనులు

దామరమడుగు పంచాయతీలో ఇప్పటివరకు రూ.4.80 కోట్ల విలువైన పనులు జరిగాయని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఇరిగేషన్ శాఖలో రూ.40 లక్షలతో కాలువ పూడికతీత, మరమ్మతులు పూర్తి చేశామని, రూ.1.18 కోట్లతో మూడు పనులు మంజూరయ్యాయని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్‌లో రూ.25.30 లక్షలతో ఐదు సీసీ రోడ్లు, ఆర్‌ఆర్ నగర్‌లోని ముస్లిం బరియల్ గ్రౌండ్ ప్రహరీ, లెవలింగ్ పనులు పూర్తయ్యాయని, రూ.16 లక్షలతో రెండు సీసీ రోడ్లు, దామరమడుగు--1లో విలేజ్ హెల్త్ క్లినిక్ పనులు జరుగుతున్నాయని, దామరమడుగు--2లో రూ.19 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ మంజూరైందని తెలిపారు. విద్యుత్ శాఖలో రూ.86.16 లక్షలతో వివిధ పనులు చేపట్టామని పేర్కొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్‌లో రూ.32.33 లక్షలతో 11 డ్రెయిన్ వర్క్స్, పైప్‌లైన్ పనులు పూర్తి చేశామని, రూ.14 లక్షలతో మూడు పనులు జరుగుతున్నాయని, రూ.63.90 లక్షల జల్ జీవన్ మిషన్ పనులు మంజూరయ్యాయని చెప్పారు. ఆర్ అండ్ బీ ద్వారా రూ.5 లక్షలతో రెండు ప్యాచ్ వర్క్‌లు పూర్తయ్యాయని, వీపీఆర్ ఫౌండేషన్ సీఎస్ఆర్ కింద దామరమడుగు జడ్పీ స్కూల్‌కు రూ.30 లక్షలు, ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ లెవలింగ్‌కు రూ.1 లక్ష అందించామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా 37 మందికి రూ.29.82 లక్షలు అందించామని వివరించారు. గత ఎన్నికల్లో దామరమడుగు ప్రజలు చరిత్ర తిరగరాస్తూ తొలిసారి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని, అందుకు శిరసు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. రాబోయే రోజుల్లో దామరమడుగును మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

కాలయకాగళ్లులో రూ.2.03 కోట్ల పనులు.. కోవూరు కాలువపై కొత్త వంతెన

కాలయకాగళ్లు పంచాయతీలో ఇప్పటివరకు రూ.2.03 కోట్ల విలువైన పనులు జరిగాయని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఎంపీటీసీ అభ్యర్థి శ్రీమతి పేరం జానకమ్మ గారి తండ్రి గతంలో సర్పంచ్‌గా పనిచేశారని, ఆ నేపథ్యం చూసి ఆమెను నిలబెట్టామని చెప్పారు. ఇరిగేషన్ శాఖలో రూ.7.50 లక్షలతో పంట కాలువల మరమ్మతులు, రూ.89.99 లక్షలతో కోవూరు కాలువపై వంతెన నిర్మాణం జరుగుతోందని, ఇరవై, ముప్పై ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఈ వంతెన రైతుల రాకపోకలకు, ధాన్యం తరలింపునకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు చెప్పడంతో మంజూరు చేయించామని తెలిపారు. పంచాయతీరాజ్‌లో రూ.15 లక్షలతో మూడు సీసీ రోడ్లు, రూ.20 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ పనులు జరుగుతున్నాయని, రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, శ్మశానవాటిక ప్రహరీ పనులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

విద్యుత్ శాఖలో ఆర్‌డీఎస్ఎస్ ద్వారా రూ.30.33 లక్షలతో త్రీఫేజ్, 24 గంటల కరెంట్ సరఫరా అందించామని, ఆర్‌డబ్ల్యూఎస్‌లో రూ.5.80 లక్షలతో ఆరు సీసీ డ్రెయిన్లు, రూ.13.21 లక్షలతో తాగునీటి పనులు చేశామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎనిమిది మందికి రూ.6.80 లక్షలు అందించామని చెప్పారు. పల్లె పండుగ 3.0 కింద నియోజకవర్గానికి రూ.11 కోట్లు రాగా, గ్రామాలకు వెళ్లే లింక్ రోడ్ల మరమ్మతులు చేపడుతున్నామని వివరించారు. గ్రామస్థులు కోరిన ఇతర పనులను వీపీఆర్ ఫౌండేషన్, సీఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయించి చేపడతామని హామీ ఇచ్చారు.

## పెనుబల్లిలో రూ.4.17 కోట్ల పనులు.. రైతులకు పట్టాలు, 200 ఎకరాలకు దారి

కోవూరు నియోజకవర్గంలోని 82 పంచాయతీల్లో ప్రతిచోటా పనులు చేశామని చెప్పిన ఎమ్మెల్యే గారు, పెనుబల్లిలో ఇప్పటివరకు రూ.4.17 కోట్ల విలువైన పనులు జరిగాయని తెలిపారు. ఇరిగేషన్ శాఖలో రూ.52.29 లక్షలతో 10 కాలువల పూడికతీత, మరమ్మతులు చేశామని, రూ.17.27 లక్షలతో రెండు పనులు మంజూరయ్యాయని చెప్పారు. పంచాయతీరాజ్‌లో రూ.23.80 లక్షలతో నాలుగు సీసీ రోడ్లు, రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్, రూ.26 లక్షలతో ఏడు సీసీ రోడ్లు మంజూరయ్యాయని, రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.1.50 కోట్లతో పెనుబల్లి--మినగల్లు రోడ్డు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ శాఖలో టీ అండ్ డీ గ్రాంట్ ద్వారా రూ.11.80 లక్షలతో వివిధ పనులు, ఆర్‌డీఎస్ఎస్ ద్వారా రూ.28.06 లక్షలతో త్రీఫేజ్, 24 గంటల కరెంట్ సరఫరా అందించామని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్‌లో రూ.47.72 లక్షలతో 13 సీసీ డ్రెయిన్లు, టీటీడీ భజన మందిరం పథకం కింద ఎస్టీ కాలనీలో వినాయకస్వామి గుడి (భజన మందిరం) నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయని, ఎన్నికల తర్వాత ఆ పనులు చేపడతామని చెప్పారు. వీపీఆర్ ఫౌండేషన్ సీఎస్ఆర్ ద్వారా సాల్మాన్‌పురంలో శ్మశానవాటిక ప్రహరీ, లెవలింగ్ పనులకు రూ.10 లక్షలు, తాగునీటి పనులకు రూ.3.20 లక్షలు అందించామని, శ్మశానవాటికను మొత్తం రూ.20 లక్షలతో పూర్తి చేశామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా 10 చెక్కులకు రూ.14.93 లక్షలు అందించామని వివరించారు.

ప్రచారానికి వచ్చినప్పుడు రైతులు చెప్పిన సమస్యల్లో సగమైనా తీర్చామని భావిస్తున్నట్లు ఎమ్మెల్యే గారు అన్నారు. సాదా బైనామా కింద ఉన్న రైతులకు పట్టాలు ఇప్పిస్తామని ఇచ్చిన మాటకు సంబంధించిన ఫైల్ కలెక్టర్ గారి వద్ద ఉందని, ఎన్నికల తర్వాత ఇస్తామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే రెండు వందల ఎకరాల రైతులకు దారి ఇచ్చి తీరుతామని మాట ఇచ్చారు.

## జొన్నవాడలో రూ.1.41 కోట్ల పనులు.. అవినీతి రహిత కోవూరు దిశగా

జొన్నవాడ కామాక్షి తాయి సాక్షిగా అవినీతి రహిత కోవూరు నియోజకవర్గం చేస్తామని చెప్పామని, అక్షరాలా చేసి చూపించామని ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ పంచాయతీలో ఇప్పటివరకు రూ.1.41 కోట్ల విలువైన పనులు జరిగాయని తెలిపారు. ఇరిగేషన్ శాఖలో రూ.14.90 లక్షలతో కాలువల పూడికతీత, మరమ్మతులు, పంచాయతీరాజ్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, రూ.15 లక్షలతో ఐదు సీసీ రోడ్లు మంజూరయ్యాయని చెప్పారు. విద్యుత్ శాఖలో టీ అండ్ డీ గ్రాంట్ ద్వారా రూ.2.02 లక్షలతో వివిధ పనులు చేపట్టామని, ఆర్‌డబ్ల్యూఎస్‌లో రూ.62.50 లక్షలతో 18 సీసీ డ్రెయిన్లు, పంపుసెట్లు, రూ.13.50 లక్షలతో తాగునీటి సదుపాయం కల్పించామని పేర్కొన్నారు.

వీపీఆర్ ఫౌండేషన్ సీఎస్ఆర్ కింద రూ.15 లక్షలతో సీసీ డ్రెయిన్లు, ఇంకుడు గుంతలు నిర్మించామని, సీఎంఆర్ఎఫ్ ద్వారా 10 మందికి రూ.12.10 లక్షలు అందించామని వివరించారు. ఇప్పటివరకు గడిచింది రెండున్నరేళ్లు మాత్రమేనని, ఇంకా రెండున్నరేళ్లు ఉందని, ఇళ్లు, ఇంటి పట్టాలు, రోడ్లు, డ్రెయిన్లు వంటి పనులు చేయాల్సి ఉందని చెప్పారు.

## నామినేషన్ ఉపసంహరణకు అంగీకారం

కూటమిలో స్థానం దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన తెలుగుదేశం నేత పెంచల ప్రసాద్ గారిని ఎమ్మెల్యే గారు, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీ గారితో పాటు వెళ్లి కలిశారు. ఆ స్థానంలో కూటమి తరపున నిలిచిన బీజేపీ అభ్యర్థి శ్రీ కేతన్ గారికి సహకరించాలని సూచించారు. దీంతో ఆయన తన నామినేషన్‌ను ఉపసంహరించుకునేందుకు అంగీకరించారు. ఈ నిర్ణయానికి సహకరించిన పెంచల ప్రసాద్ గారికి ఎమ్మెల్యే గారు ధన్యవాదాలు తెలిపారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు కోసం ఫారం-18 పంపిణీ



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటరు జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభమైనందున, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-18 పంపిణీ కార్యక్రమాన్ని సికింద్రాబాద్‌లో నిర్వహించారు.

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆడం సంతోష్ కుమార్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం ఫారం-18లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, గుంటి కృష్ణ, నాయకురాళ్లు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు అర్హతలు:
01-11-2026 నాటికి డిగ్రీ పొంది మూడేళ్లు పూర్తయి ఉండాలి.
సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసి అయి ఉండాలి. గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి.

కావాల్సిన పత్రాలు
డిగ్రీ లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్
ఆధార్ కార్డు జిరాక్స్
ఓటర్ ఐడీ జిరాక్స్
పాస్‌పోర్ట్ సైజు ఫొటో
దరఖాస్తుకు చివరి తేదీ: 06-11-2026

అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎవశేవశ్రీఖఅస్త్రుఖుఖు.అఉష.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత ఈఆర్ఓ/ఏఈఆర్ఓ కార్యాలయంలో ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఫారం-18 కావాల్సిన వారు నిర్వాహకులను సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా కాసాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గా మాత రెండవ వార్షికోత్సవం

**వేద పండితులు హరి ప్రసాద్**

హత్నూర మండలం కాసాల గ్రామంలో ఆదివారం శ్రీ దుర్గా భవాని మాత రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య హోమం, కుమార్చన



తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేకంగా అలంకరించి పూజల నిర్వహించడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ ఉత్సవాలలో మహిళలు, గ్రామ పెద్దలు అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా అర్చకులు హరి ప్రసాద్ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు సల్లంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై దుర్గమ్మ అమ్మ వారిని దర్శించుకున్నారు

# న్యాయం కోసం జీవికా ఇండస్ట్రీ ముందు రైతుల ధర్నా

## ప్రాణాలు కాపాడలంటూ ఆవేదనా వ్యక్తం చేశారు



మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని జీవిక స్టీల్ పరిశ్రమతో తీవ్ర నీటి కాలుష్యం, వాయు కాలుష్యం ఏర్పడుతోందని, వ్యవసాయ పంట పొలాల్లో దుమ్ము ధూళితో పంటలు నష్టపోతున్నాయని రైతులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రైతులు, గ్రామస్తులు, నాయకులు కలిసి కంపెనీ ముందు టెంట్ వేసి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. వెంటనే కంపెనీ అనుమతులు రద్దు చేసి జీవిక కంపెనీని తొలగించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ "జీవిక స్టీల్ పరిశ్రమ వల్ల మా బోర్లు, బావుల నీరు కలుషితమై తాగడానికి కూడా పనికిరాకుండా పోయిందని . పరిశ్రమ నుండి వచ్చే దుమ్ము, పొగతో వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి. పశువులకు కూడా రోగాలు వస్తున్నాయి.రైతులు అన్నారు గతంలో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. పీసీబీ అధికారులు వచ్చి చూసి వెళ్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదు. వెంటనే కంపెనీని మూసివేయకపోతే ఆమరణ నిరాహార దీక్షలు చేస్తాం. మా భూములు, మా ప్రాణాలు కాపాడండి" అని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో చేగుంట, అనంతసాగర్ చిన్న శివునూర్ చేగుంట, ఉల్లి తిమ్మాయి పల్లి రైతులు, గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా చూస్తున్నారు.

# చేగుంటలో 20 ఏళ్ల నిరీక్షణకు తెర.. సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్



మెదక్ జిల్లా, చేగుంట పట్టణ కేంద్రంలోని గ్రామ పంచాయతీకి ఎదురుగా 7వ వార్డు పరిధి శ్రీనివాస్ నగర్ కాలనీ లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది; ఆదివారం స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి పనులను శాస్త్రోక్తంగా ప్రారంభించారు; ఈ సందర్భంగా 7వ వార్డు సభ్యుడు ఆరిఫ్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సీసీ రోడ్డు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, గ్రామ పంచాయతీ పాలకవర్గం, సర్పంచ్ ప్రత్యేక చొరవతో నేడు పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు; వార్డులోని మరో రెండు గల్లీలలో కూడా తదుపరి బడ్జెట్‌లో నిధులు కేటాయించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు; అనంతరం ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. గతంలో ఇక్కడ మంజీరా పాఠశాల ఉండేదని, నిత్యం వెయ్యి మంది విద్యార్థులు, ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన మార్గమైనప్పటికీ ఏళ్ల తరబడి రోడ్డు నిర్మాణం నోచుకోలేదని గుర్తుచేశారు; అత్యవసర ప్రాధాన్యత ఉన్న ప్రాంతాలను గుర్తిస్తూ గ్రామమంతటా క్రమపద్ధతిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చేగుంట మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ సంద్రుగు సతీష్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# విధులు నిర్వహిస్తున్న ప్రవళికపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**టీ.జే.ఎం.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో విధులు నిర్వహిస్తున్న మణుగూరు డిపో మహిళా కండక్టర్ ప్రవల్లికపై జరిగిన దాడి ఘటనను తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం తీవ్రంగా ఖండించింది. ఆధార్ కార్డు లేకపోవడంతో టికెట్ తీసుకోవాలని సూచించిన కండక్టర్ ప్రవల్లికను ప్రయాణికురాలు తోసివేయడంతో ఆమె కిందపడి ప్రమాదానికి గురైన ఘటన అత్యంత బాధాకరమని యూనియన్ నాయకత్వం పేర్కొంది. ప్రయాణికులకు నిరంతరం సేవలందిస్తూ, వేకువజాము నుంచి అర్ధరాత్రి వరకు విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులపై దాడులకు పాల్పడటం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేసింది. రాత్రనకా, పగలనక ,పండుగలనక నిరంతరం ప్రజలకు సేవలందించే కార్మికులకే రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులపై దాడులను ఏమాత్రం సహించబోమని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై హత్య నేరం క్రింద కేసు బుక్ చేసి నాన్ బెలబుల్ క్రింద అరెస్ట్ చేసి రిమాండుకు పంపి కఠిన చర్య తీసుకోవాలని టీజేఎంయు డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా



ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే పటిష్టమైన చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది. ఈ సమస్యపై త్వరలో ఆర్టీసీ వీసీ, ఎండీ ని కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం వెల్లడించింది. ఆర్టీసీ కార్మికులపై దాడులకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. అలాగే భవిష్యత్తులో కార్మికులపై ఇలాంటి దాడులు పునరావృతమైతే తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ అన్ని కార్మిక సంఘాలతో ఐక్యంగా ఉద్యమించి పెద్దఎత్తున కార్యాచరణ చేపడుతుందని హెచ్చరించింది.

# మన రిజర్వేషన్లపై సమాలోచన" కార్యక్రమం విజయవంతం





యాదవుల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలి
యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ పిలుపునిచ్చారు.

హుజూర్‌నగర్‌లో యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "రేపటి భవిష్యత్ తరాల కోసం... మన రిజర్వేషన్లపై -- సమాలోచన" ముఖాముఖి సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వక్తలు, సంఘం ప్రతినిధులు పాల్గొని రిజర్వేషన్ల ప్రాధాన్యత, యాదవ సామాజిక వర్గానికి సంబంధించిన హక్కులు, విద్యా--ఉద్యోగ అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రిజర్వేషన్లు కేవలం ప్రస్తుత తరానికి మాత్రమే సంబంధించిన అంశం కాదని, రాబోయే భవిష్యత్ తరాల విద్యా, ఉద్యోగ, సామాజిక అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. రిజర్వేషన్లకు సంబంధించిన చారిత్రక నేపథ్యం, ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు, చట్టపరమైన అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

యాదవ సామాజిక వర్గం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని, యువతకు విద్యా అవకాశాలు పెంపొందించడంతో పాటు రాజకీయ చైతన్యం, సామాజిక ఐక్యతను బలోపేతం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. మన హక్కుల గురించి తెలుసుకోవడం, వాటి సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశం లో హుజూర్నగర్ పట్టణ యాదవ సంఘం నాయకులు జక్కుల మల్లయ్య యాదవ్ గారు, యాదవ రాజ్యాధికార సాధన సమితి జిల్లా అధ్యక్షులు గొల్ల మల్లికార్జున్ యాదవ్ గారు, మహిళా అధ్యక్షురాలు వర్రె కవిత యాదవ్ గారు, హుజూర్నగర్ నియోజకవర్గం యాదవ ఉద్యోగ సంఘం అధ్యక్షులు జక్కుల వెంకటేశ్వర్లు యాదవ్ గారు, మాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ యాదవ్ గారు, ్రాూజూ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్ గారు,¯=ూూ రాష్ట్ర కోశాధికారి గంధం లింగయ్య యాదవ్ గారు, గుడిమల్కాపురం సర్పంచ్ పుల్లేడి శ్రీనివాసరావు యాదవ్ గారు, జక్కుల శ్రీరామ్ యాదవ్ గారు టీచర్, చిర్రా శ్రీనివాస్ యాదవ్ గారు, మద్దుల నాగరాజు యాదవ్ గారు, ముక్కెర్ల మట్టయ్య యాదవ్ గారు, జక్కుల కొండలు యాదవ్ గారు, జక్కుల నాగరాజు యాదవ్ గారు, జక్కుల లక్ష్మణ్ లెక్చరర్ గారు, పండగ కొరివి వీరయ్య యాదవ్ గారు, ఆవు దొడ్డి మహేష్ యాదవ్ గారు, చెవుల లింగయ్య యాదవ్ గారు, గోల కృష్ణయ్య యాదవ్ గారు, ఎల్లావుల శివశంకర్ యాదవ్ గారు, కుంటి గొల్ల నవీన్ యాదవ్ గారు,నాయకులకు, యువతకు, కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

"మన హక్కులపై మనకు అవగాహన ఉండాలి... మన భవిష్యత్ తరాల కోసం మనమంతా ఐక్యంగా కృషి చేయాలి."

యాదవ రాజ్యాధికార సాధన సమితి

# అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దామెర వాసి గొర్రె థామస్

**●అంబేద్కర్ ఆశయాల సాధనకు మరింత కృషి చేస్తా -- థామస్**





తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన గొర్రె థామస్ ఎన్నికయ్యారు.ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెల్మకంటి దయాకర్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో థామస్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.గతంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గొర్రె థామస్ సంఘం అభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల ప్రచారానికి విశేష కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. ఈ నియామకంపై ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలకు చెందిన అంబేద్కర్ వాదులు, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గొర్రె థామస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు వెల్మకంటి దయాకర్‌కు, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలైన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. గతంలో జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో తనకు సహకరించిన సంఘ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా అందరి సహకారంతో ఐక్యంగా ముందుకు సాగుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పారంద స్వామి, అధికార ప్రతినిధి ఇసంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షుడు జన్ను నర్సయ్య, ముఖ్య సలహాదారు ఇసంపెల్లి నీలయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు వివేకానంద, జంగిలి భాస్కర్, వల్లందాస్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలంలో బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యం

**●మండలంలో బూత్ కమిటీల ఏర్పాటు:బీజేపీ నాయకులు**





భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ, గోపాలపూర్ గ్రామాల్లో బీజేపీ బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షత వహించారు.కోతులనడుమ గ్రామంలో 285, 286 బూత్‌లకు అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కనిపర్తి శామ్ సుందర్, ఎర్రోళ్ల అఖిల్, మాట్ల వినయ్, రావుల శ్రీధర్, మాట్ల విశాల్, రావుల శ్రీకాంత్, పల్లపు శ్రీను, గట్టు శ్రీనివాస్ బీజేపీలో చేరారు.పార్టీలో చేరిన వారికి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.గోపాలపూర్ గ్రామంలో 305వ బూత్ అధ్యక్షుడిగా కుమ్మరి సతీష్, 306వ బూత్ అధ్యక్షుడిగా చిత్రాల భాస్కర్, 307వ బూత్ అధ్యక్షుడిగా ఉప్పుల శివప్రకాష్ ఎన్నికయ్యారు.అదేవిధంగా చేరికల కమిటీ సభ్యుడిగా చిదురల వెంకటేష్‌ను నియమించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, బూత్ స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చిత్రాల వెంకటేష్, సీనియర్ నాయకుడు కంచర్ల శంకరయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎర్రోళ్ల రాజు, మడిపల్లి కొమురయ్య, మాట్ల జయేందర్, చిరంజీవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి గోలి శ్రీనివాస్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం



వెల్దండ, అక్టోబర్ 25: మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన మల్లోజు మంజుల ఇంటి నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, నాయకులు బుచ్చిబాబు, గూళ్ల వెంకటేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి ఆదివారం విజయవాడ వాస్తవ్యులు పామర్తి విజయ భాస్కరరావు కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళాన్ని అన్నదానం కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో రమణ రాజు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# ద్వారకాతిరుమల శేషాచల కొండపై వృద్ధుడి మృతదేహం



ద్వారకాతిరుమల శేషాచల కొండపై గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమై కలకలం రేపింది.దుర్వాసన రావడంతో గమనించిన ఆలయ సెక్యూరిటీ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ టి.సుధీర్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.మృతుడిని తూర్పుగోదావరి జిల్లా గోకవరం ప్రాంతానికి చెందిన సత్యనారాయణగా గుర్తించారు. అయిదు రోజుల క్రితమే వృద్ధాప్యంతో మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు...

అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ ఎక్సైజ్ సీఐ పి.వెంకటరమణ హెచ్చరించారు. గుడివాడలో ఐస్‌క్రీమ్ బండ్లు, గూడు ఆటోలు, గూడు లారీలు, టార్పాలిన్ కట్టిన వాహనాలతో పాల వ్యానులతో సహా అన్ని వాహనాలను ఆయన తన సిబ్బందితో తనిఖీ చేశారు. స్థానిక ఎన్నికల్లో అక్రమ మద్యం తరలించేవారు ఎంతటివారిపై అయినా చర్యలు తప్పవని హెచ్చరించారు.













# గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

- ప్రజల మధ్యకు కూటమి అభ్యర్థి లోకం నాగలక్ష్మి నాని!
- మొగల్తూరు మండల అభివృద్ధే లక్ష్యం
- ప్రజల ఆశీర్వాదమే బలమంటున్న లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు

మొగల్తూరు మండలం లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మొగల్తూరు మండలంలో రాజకీయ సందడి నెలకొంది. మొగల్తూరు మండలం జడ్పీటీసీ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) స్థానిక నాయకుల అండతో గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమెకు మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటుండటంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కుతోంది.

### గ్రామ గ్రామాన ప్రచారం.. ప్రజలతో మమేకం!

జడ్పీటీసీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చిన లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) ప్రతి గ్రామంలోనూ విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు. ఓట్ల అభ్యర్థన పైనే కాకుండా గ్రామ ప్రజల సమస్యలు, గ్రామాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల కొరత, రహదారులు, పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు.
గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధుల చొరవ ఎంతో ముఖ్యమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో తాను ఎన్నికల బరిలోకి దిగినట్లు ఆమె ప్రచారంలో వివరిస్తున్నారు. ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ, ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతూ తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు.





### అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్న కార్యకర్తలు!

లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) ఎన్నికల ప్రచారానికి కూటమి శ్రేణులు ఉత్సాహంగా సహకరిస్తున్నాయి. గ్రామాల్లో ఆమె పర్యటన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంట నడుస్తూ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. గ్రామ ప్రజలు సైతం ఆమెను ఆప్యాయంగా పలకరిస్తూ తమ మద్దతును తెలియజేస్తున్నారు.
కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ప్రతి ఓటరును కలుసుకోవడం, అభ్యర్థి లక్ష్యాలను ప్రజలకు వివరించడం, గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రచారంలో ప్రాధాన్యత ఇస్తున్నారు.
గ్రామాల్లో లభిస్తున్న ఆదరణతో కూటమి శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. అయితే ఎన్నికల్లో ప్రజల తీర్పే అంతిమమని, ప్రతి ఓటరును గౌరవిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

### గెలిపిస్తే అభివృద్ధికి పెద్దపీట!

మొగల్తూరు మండలంలో జడ్పీటీసీ స్థానం నుంచి విజయం సాధిస్తే మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఆమె ప్రచారంలో పేర్కొంటున్నారు. మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల మధ్య సమన్వయం అవసరమని, ఆ దిశగా కృషి చేస్తానని ఆమె వివరిస్తున్నారు. ప్రజలు తనకు ఒక్క అవకాశం కల్పిస్తే వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని, మొగల్తూరు మండల అభివృద్ధిని పరుగులు పెట్టించడమే తన ప్రధాన లక్ష్యమని చెబుతున్నారు.

### అభివృద్ధి నినాదంతో ముందుకు ప్రజల తీర్పుపై ఆశలు!

మొగల్తూరు మండల జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) గ్రామాల పర్యటనలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజలతో నేరుగా మమేకమవడం, వారి సమస్యలను తెలుసుకోవడం, అభివృద్ధిపై తన ఆలోచనలను వివరించడం ద్వారా ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు కూటమి నాయకులు, కార్యకర్తలు సైతం అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నారు. గ్రామస్థాయిలో ప్రజలతో సంబంధాలను బలోపేతం చేసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. మొత్తంగా మొగల్తూరు మండలంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు (నాని) ప్రచారం ఎన్నికల వేడిని పెంచుతోంది. గ్రామాల్లో లభిస్తున్న ఆదరణ ఓట్ల రూపంలో ఎంతవరకు ప్రతి ఫలిస్తుందనేది ఎన్నికల ఫలితాల తర్వాత తేలనుంది. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి మండల అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో ఆమె ముందుకు సాగుతున్నారు.

## ప్రశాంతంగా జరగిన వెల్దుర్తి మండల ఎంపీటీసీ నామినేషన్



వెల్దుర్తి మండల ఎంపీటీసీ నామినేషన్ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాయకత్వం లో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. జూలకంటి అక్కిరెడ్డి, కుర్రి శివారెడ్డి, కళ్ళం రామాంజి రెడ్డి, సంజీవరెడ్డి, కాబోయే ఎంపీపీ దేశావత్ మల్లయ్య నాయక్ కి మండలంలోని ప్రతి ఒక్క గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు చాలా సహకరించారు. ఈ నామినేషన్ సందర్భంగా మండల ఆఫీసు నుండి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నివాసం వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొర్ల వారి పుట్టినరోజు వేడుకలు

### రుద్విక్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అంజిబాబు





అనాకోడరు గ్రామంలో గొర్ల నాగరాజు మనవడు రుద్విక్ మొదటి పుట్టినరోజు వేడుకలలో ఆదివారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని రుద్విక్ కు ఆశీర్వాదాలు అందించి అక్షింతలు వేశారు. రుద్విక్ మొదటి పుట్టినరోజు సందర్భంగా 100 మంది మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. రుద్విక్ ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు.

# పేరుపాలెం సెంటర్లో రహదారిపైనే దుకాణాలు!

- ప్రయాణికులు, స్థానికులకు తప్పని ఇబ్బందులు
- రహదారిపై ఆక్రమణలతో రాకపోకలకు అంతరాయం

మొగల్తూరు మండలంలోని పేరుపాలెం సెంటర్లో రహదారిపైనే దుకాణాలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై దుకాణాలు నిర్వహిస్తుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
పేరుపాలెం సెంటర్ నిత్యం వాహనాలు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఈ నేపథ్యంలో రహదారిపైనే దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల రహదారి అందుబాటులో ఉన్న విస్తీర్ణం తగ్గి ప్రయాణికులు



ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.
రహదారులు ప్రయాణానికెనా.?
రహదారులు ప్రజల రాకపోకలకు ఉపయోగపడాల్సి ఉండగా, వాటిపైనే దుకాణాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వ్యాపారాలు నిర్వహించుకోవడానికి అభ్యంతరం లేకపోయినా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు.
అధికారులు స్పందించాలి!
పేరుపాలెం సెంటర్లో రహదారిపై దుకాణాల నిర్వహణతో ఏర్పడుతున్న సమస్యను సంబంధిత అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. రహదారులకు అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పేరుపాలెం సెంటర్లో రహదారిపై ఏర్పడుతున్న అడ్డంకులను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మాజీ మంత్రి విడదల రజిని ని పరామర్శించిన వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యేలు

చిలకలూరిపేటలోని మాజీ మంత్రి విడదల రజిని నివాసానికి వైఎస్సార్‌సీపీ కి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు వెళ్లారు. వారిలో మాజీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి విడదల రజని కలిసి పరామర్శించారు.



## బండి ముత్యాలమ్మను దర్శించుకున్న ప్రముఖ వ్యాపారవేత్త సత్తినేని తాతాజీ

మొగల్తూరు మండలం కొత్తట గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సత్తినేని తాతాజీ ముత్యాలపల్లిలో వెలసి యున్న శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందారు. స్థానికంగా భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



## :కనులపండువగా క్రిష్ణారెడ్డి దంపతులచే శ్రీ వేంకటేశ్వరుని కల్యాణం...









మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాస కళ్యాణం భక్తుల భక్తి భావాల నడుమ కనులపండువగా ఒక వేడుకగా జరిగింది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులతో పాటు వారి కుమారులు వేంకట మానస్ వేంకట ప్రణయ్ కుటుంబ సమేతంగా నిర్వహించిన ఈ కళ్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, వీక్షించి భక్తి తన్మయత్వంలో పరవశించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణ మధ్య శాస్త్రోక్తంగా ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపానికి తోడ్కొని వచ్చి స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమం మొత్తం భక్తి పారవశ్యంతో సాగి, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి, పుష్పాలతో అలంకరించిన మండపంలో కళ్యాణం జరిపారు. స్వామివారికి పల్లకీ సేవను చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కళ్యాణంలో భక్తులకు సకల వసతుల్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కళ్యాణ ఏర్పాట్లను నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షించారు. ఈ కళ్యాణం లో మెయిల్ సీఈఓ పురిటిపాటి వేంకట సుబ్బారెడ్డి, సుమలత దంపతులు పాల్గొన్నారు.

## చిట్టవరం ఎంపీటీసీ అభ్యర్థిగా ఉమాలక్ష్మి ఇంటింటా ప్రచారం



### ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం చిట్టవరం ఎంపీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున బుడితి శ్రీనివాస్ సతీమణి ఉమాలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు, నరసాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఆశీస్సులతో ఆమె ఎన్నికల బరిలో నిలిచారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. నామినేషన్ అనంతరం శనివారం ఆమె చిట్టవరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌పై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొంటూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.









## ఆకాశంలో మరో తార బిజిలీ

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా పవన్ సాధినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం... 'ఆకాశంలో ఒక తార'. సాత్విక వీరవల్లి కథానాయిక. శ్రుతిహాసన్ కీలక పాత్రని పోషిస్తున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాతో కలిసి లైట్ బాక్స్ మీడియా పతాకంపై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్నారు. శనివారం ఈ చిత్రంలోని మరో ముఖ్య పాత్రని పరిచయం చేస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం.బిజిలీ అనే ఆ పాత్రలో రుహానీ శర్మ నటిస్తున్నారు. అనుకోని సమయంలో కథలోకి ప్రవేశించి, అప్పటివరకూ సాగుతున్న ప్రయాణానికి ఓ కొత్త వెలుగుని తీసుకొచ్చే సహజమైన పాత్ర ఇదని, ప్రేక్షకులకు అందమైన అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు చెప్పాయి. ఓ పల్లెటూరి అమ్మాయి తన కలల్ని నిజం చేసుకునే ప్రయాణం, ఆమెకు అండగా నిలిచిన వ్యక్తుల కథతో ఈ చిత్రం రూపొందుతోంది. నవంబరు 20న తెలుగుతోపాటు తమిళ, హిందీ, మలయాళ భాషల్లో విడుదలకానుంది.

## 'జైలర్ 2'కు వసూళ్ల వర్షం.. త్వరలో రెండు రికార్డులు బద్దలు



సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ఇందులో టైగర్ ముత్తువేల్ పాండియన్‌గా రజనీ మరోసారి తన అభినయంతో అదరగొట్టారు. 'జైలర్'కు సీక్వెల్‌గా నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రం 10 రోజుల్లో రూ.666 కోట్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. శంకర్ దర్శకత్వంలో రజనీకాంత్ నటించిన '2.ఓ' ఇప్పటివరకూ అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రంగా (రూ.691 కోట్లు) ఉంది. 'జైలర్ 2' మరో రూ.25 కోట్లు సాధిస్తే, '2.ఓ' రికార్డును అధిగమించినట్లే. విజయ్ నటించిన 'లియో' రూ.605.9 కోట్లతో ఈ జాబితాలో మూడో స్థానంలో ఉంది. 2023లో వచ్చిన 'జైలర్' రూ.604.7 కోట్లు వసూలు చేసింది. సంస్కృతిని ప్లేట్లలో వెతక్కండి.. 'ఇడుపు కాయితం' ట్రోల్స్‌పై వేణు ఊడుగులఅమరోవైపు కేరళలో 'బాహుబలి 2' రికార్డును బద్దలుకొట్టే దిశగా 'జైలర్ 2' దూసుకెళ్తోంది. కేరళలో సుమారు రూ.70 కోట్లు సాధించడం ద్వారా ఆ రాష్ట్రంలో అత్యధిక వసూళ్లు చేసిన మలయాళేతర సినిమాగా 'బాహుబలి 2' నిలిచింది. త్వరలోనే 'జైలర్ 2' ఈ రికార్డును అధిగమించనున్నట్లు ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. 'జైలర్ 2'లో విలన్లుగా ఎస్.జె.సూర్య, విద్యాబాలన్, మిథున్ చక్రవర్తి, ప్రత్యేక పాత్రల్లో మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, హృతిక్ రోషన్, జాకీ ష్రాఫ్, విజయ్ సేతుపతి ప్రేక్షకులను అలరించారు.

## 'రామాయణ' అడ్వాన్స్ బుకింగ్స్ అదరహో.. ఐమ్యాక్స్ టికెట్ ఎంతంటే!



రామాయణం ఆధారంగా సుమారు రూ.4 వేల కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' . రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్ లాంటి ప్రముఖ తారాగణం నటించడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అమితాసక్తి నెలకొంది. ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతున్న సంగతి తెలిసిందే. తొలి భాగం నవంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ వరల్డ్ స్థాయిలో, వేల స్క్రీన్లలో 'రామాయణ: ది రైజ్ ఆఫ్ లెజెండ్'ను విడుదల చేయడానికి నిర్మాత

## ఇలాంటి హారర్ సినిమా ఈ మధ్య రాలేదు

"థియేటర్లలో ప్రేక్షకులకు ఓ మంచి అనుభూతిని అందించాలన్న ఉద్దేశంతో చేసిన చిత్రమే '418" అన్నారు దర్శకుడు కీర్తన్ నాదగౌడ. దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో కీర్తన్ రూపొందించిన ఈ చిత్రంలో చైత్ర ఆచార్ ప్రధాన పాత్ర పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ.. "అందరూ ఈ సినిమా చాలా బాగుందని చెప్తూనే.. సౌండ్ డిజైనింగ్ అద్భుతంగా ఉందని కొనియాడుతున్నారు" అన్నారు. దర్శకుడు కీర్తన్ మాట్లాడుతూ.. "సాంకేతికంగా సౌండ్, మ్యూజిక్, విజువల్స్‌ని దృష్టిలో పెట్టుకునే ఈ స్క్రిప్ట్ సిద్ధం చేశాం. ప్రేక్షకులకు ఓ మంచి అనుభూతిని అందించే ఉద్దేశంతో ఈ చిత్రం చేశాం" అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ ఎర్నేని, శశిధర్ రెడ్డి, ప్రీతి పగడాల, హిరణ్మయి, చరణ్ లక్కరాజు, సంజన తదితరులు పాల్గొన్నారు.

'ఆర్‌సి 17'.. క్లాప్ కొట్టేది ఆ రోజే

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at sunday web serives , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com